

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ
USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 64 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | శుక్రవారం 15 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం

ఆదాయ వృద్ధికి సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం

పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం

2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యం

ఖనిజాలకు విలువ జోడించి ఆదాయం పెంచుకోవాలని సూచన

పన్ను చెల్లింపుదారులను వేధించకుండా టెక్నాలజీతో వసూళ్లు చేయాలని ఆదేశం

ఎర్రచందనం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించేలా ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

పన్ను ఎగవేతలను అరికట్టి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న లీకేజీలను సమూలంగా మూసివేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఒక ఆయుధంగా వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, రవాణా వంటి కీలక శాఖల్లో ఏఐ ఆధారిత టూల్స్ వాడటం ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించి, నిబంధనల ఉల్లంఘనలను నివారించాలని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత జీఎస్టీ రిటర్న్స్ స్క్రూటినీ వంటి విధానాలతో పారదర్శకత పెంచాలని, అయితే పన్ను చెల్లింపుదారులను ఎలాంటి వేధింపులకు గురిచేయకుండా టెక్నాలజీ సాయంతో వసూళ్లు జరపాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,27,506 కోట్ల భారీ ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,10,643 కోట్లుగా నమోదైందని, ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని అధికారులు సీఎంకు వివరించారు. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. పొరుగు రాష్ట్రాల ఆదాయ పద్ధతులను విశ్లేషించి, మన రాష్ట్రంలోనూ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు.

విలువ జోడింపుతో ఖనిజాలకు కొత్త కళ: రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఖనిజాలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) చేయడం ద్వారా గనుల శాఖ



నాని ఈజ్ బ్యాక్!

జగన్‌తో భేటీ అయిన మాజీ మంత్రి కొడాలి నాని

కృష్ణా జిల్లాలో యాక్టివ్ కావాలని జగన్ సూచన

గుడివాడతో పాటు జిల్లా బాధ్యతలు నానికి అవకాశం

మళ్లీ దూకుడు రాజకీయాలకు సిద్ధమవుతున్న కొడాలి నాని

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

కృష్ణా జిల్లా వైసీపీ పాలిటిక్స్ లో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉంటున్న మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారంటూ ఒక్కసారిగా ప్రచారం ఊపందుకుంది. తాజాగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన కొడాలి నాని

మోదీ పిలుపు

- రెండ్రోజులు వర్క్ ఫ్రం హోమ్, నో కార్ డే ప్రకటించిన ఢిల్లీ సర్కారు
- ప్రధాని మోదీ పిలుపుతో ఇంధన ఆదాపై దిల్లీ సర్కార్ దృష్టి
- ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి 2 రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్
- వాహనాలకు పెట్రోల్ కోత, కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం
- వారానికి ఒకరోజు 'నో-కార్ డే', సగం మీటింగులు ఆన్‌లైన్‌లోనే
- ప్రజా రవాణాను ప్రోత్సహించేందుకు ప్రత్యేక బస్సులు, 'మెట్రో డే'

జాతీయం, ఉష శ్రీ

కంపెనీలకు ఎలా వచ్చింది?

ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన

ఫీడ్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కైందంటూ తీవ్ర విమర్శలు

ధరలు తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్

లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జగన్ హెచ్చరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆక్వా రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని జగన్ విమర్శించారు. "మీ పరిపాలనలో దోపిడీకి ఏ రంగమూ మినహాయింపు కాదు. చివరకు ఆక్వా ఫీడ్

ఒక రోజు 'నో వెహికిల్ డే'

"నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం

మంత్రులు, ఎమ్మెల్యేలు కాన్వాయ్‌లు, విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ఆదేశం

వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే', సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచన

బంగారం కొనుగోళ్లు తగ్గించి, స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలని పిలుపు

ఇది భయపెట్టడానికి కాదు, సంక్షోభాన్ని ఎదుర్కొనే ముందుజాగ్రత్త చర్య అని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం – నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు

ఏపీ ఆర్థిక వ్యవస్థకు కొత్త రూపు

స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) అంచనాలు రూపొందిస్తున్నారని, దీనివల్ల వాస్తవ ఆర్థిక పరిస్థితిపై తక్షణ అవగాహన కలగడం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. చారిత్రక డేటాపై ఆధారపడటం వల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఈ విధానాన్ని మార్చి, ప్రతీ నెలా రాష్ట్ర ఆర్థిక వృద్ధిని జిల్లా, మండల స్థాయిలో ట్రాక్ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఇందుకోసం జీఎస్‌డీపీ విధానాన్ని అర్థం చేసుకునేలా, రియల్‌టైమ్ పద్ధతిలో అంచనాలు రూపొందించేలా అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు సిబ్బందికి మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని 5 జోన్లు, 28 జిల్లాలు, 175 నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ శిక్షణ ఉండాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి ముగ్గురు అధికారులను మాస్టర్ ట్రైనర్లుగా తీర్చిదిద్దాలని సూచించారు. మరోవైపు, వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో ఏఐ ఆధారిత ఆర్థిక విశ్లేషణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం పర్యవేక్షణలో లేని ఆర్థిక సూచికలను కూడా గుర్తించి, వాటిని కూడా ట్రాక్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో జీఎస్‌డీపీ సామర్థ్య పెంపు, రాబోయే సర్వేలు, కేపీఐల ఆడిటింగ్ వంటి పలు కీలక అంశాలపై చర్చించారు.

ఆయన్ను చూసి నేర్చుకోండి

కథనాన్ని ప్రచురించింది. మే 18న ప్రధాని మోదీ నార్వే పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. నార్డిక్ దేశాల ప్రధానులకు కనీసం 30 శాతం ప్రజామోదం కూడా దక్కడం లేదని, కానీ మోదీకి సుమారు 70 శాతం ప్రజామోదం ఉందని ఆ కథనం పేర్కొంది. "ఏ పెద్ద దేశంలోనూ ఏ నాయకుడికీ స్వదేశంలో మోదీ అంతటి జనాదరణ లేదు. ఆయన మళ్లీ పోటీ చేస్తే కచ్చితంగా గెలుస్తారు. ఇది యూరప్ నేతలకు అందని కల" అని వ్యాఖ్యానించింది. మోదీ విజయం వెనుక వేగవంతమైన ఆర్థికాభివృద్ధి, బలమైన భావజాలం, ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన రాజకీయ పార్టీ, ఆయన స్ఫూర్తిదాయక జీవిత ప్రస్థానం ఉన్నాయని విశ్లేషించింది. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఉన్నతస్థాయికి ఎదిగిన మోదీ ప్రస్థానం అరుదైనదని, ఈ విషయంలో ఆయనను నార్వే మాజీ ప్రధాని ఐనార్ గెర్హార్డ్‌సెన్‌తో పోల్చింది. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం వృద్ధితో చైనాను మించి దూసుకెళ్తోందని, 2050 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది. పర్యావరణ హిత వృద్ధిలోనూ భారత్ ముందుందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేసింది. బీజేపీ పాలనలో మత ఘర్షణలు పెరిగాయన్న విమర్శలను కూడా ఈ కథనం తోసిపుచ్చింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయని, పొరుగు దేశాల నుంచి లక్షలాది మంది ముస్లింలు భారత్‌కు వలస వస్తున్నారని, కానీ భారత్ నుంచి వెళ్లడం లేదని పేర్కొంది. నియమాల ఆధారిత ప్రపంచం కోసం నార్వేకు భారత్ వంటి మిత్రదేశాలు అవసరమని, భారత్‌కు నీతులు చెప్పడం మాని, ఆ దేశం నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆ పత్రిక తన కథనాన్ని ముగించింది.

కట్టడికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలోని సైబర్ నేరాల పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి '1930' టోల్ ఫ్రీ నెంబర్‌కు బాధితుల నుంచి ఏకంగా 9.29 లక్షల ఫిర్యాదులు అందాయని, ఇది సమస్య తీవ్రతకు అద్దం పడుతోందని తెలిపారు. ఇప్పటివరకు బాధితులు సుమారు రూ.652 కోట్ల మేర నగదును కోల్పోయారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలే (ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్) అతిపెద్ద ఆర్థిక నేరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటితో పాటు ఫిషింగ్, విషింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు మోసాలు, ఆన్‌లైన్ లోన్ ఫ్రాడ్స్, 'డిజిటల్ అరెస్ట్' వంటి కొత్త తరహా మోసాలతో ప్రజలు నిలువునా దోపిడీకి గురవుతున్నారని వివరించారు. అయితే, సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం, బ్యాంకర్లతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తూ రూ.116 కోట్లకు పైగా మొత్తాన్ని నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లకుండా నిలువరించగలిగామని అధికారులు చెప్పడం కొంత ఊరటనిచ్చింది. 'గోల్డెన్ అవర్'లో తక్షణమే స్పందించడం ద్వారా ఇది సాధ్యమైందని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే పోలీస్ యంత్రాంగం, బ్యాంకర్ల మధ్య మరింత దృఢమైన సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. ఇతరుల బ్యాంకు ఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఒక సమగ్ర 'ఏపీ సైబర్ పాలసీ'ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయిలో సీఐడీ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పనిచేస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమీక్షలో హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కేపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాలుపంచుకుని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

వైసీపీ భారీ ప్లాన్

అంటున్నారు. ఇక గతంలో వైసీపీ అధికారంలో ఉన్నపుడు కోటి గొంతుకలు వినిపించేవి ఎన్నో పదవులు సృష్టించి మరీ వైసీపీ ప్రభుత్వంలో పంచి పెట్టారు. పంచాయతీ వార్డు నుంచి పార్లమెంట్ మెంబర్ దాకా వైసీపీ వారే ఉన్నారు. నామినేటెడ్ పదవులు వీటికి అదనం. ఇలా లెక్కలేనన్ని పదవులు తీసుకున్న వారు అంతా వైసీపీ ఓటమితో సైడ్ అయిపోయారు. ఈ రోజున వైసీపీ తరఫున కేవలం కొన్ని గొంతులు మాత్రమే వినిపిస్తున్నాయి. అవి కూడా మీడియా ముందు మాత్రమే సౌండ్ చేస్తున్నాయి. గ్రౌండ్ లెవెల్ లోకి వైసీపీ వెళ్లడం లేదు, మరో వైపు క్యాడర్ ఊసు ఎవరికీ పట్టడం లేదు, పార్టీ అధికారంలో ఉన్నపుడు విపక్షంలో ఉన్నపుడు కూడా క్యాడర్ గోడు పట్టని తీరుతోనే వైసీపీ నిర్లిప్తంగా ఉండిపోతోంది.

రెట్టించిన హుషార్ తోనే : ఇక సాధారణంగా చూస్తే ఎన్నికలు జరిగి అధికారంలోకి వచ్చిన పార్టీకి తొలి ఆరు నెలలే హానీ మూన్ గా ఉంటుంది. ఆ తరువాత అంతా గతుకుల బండి మీద ప్రయాణంగానే సాగుతుంది. ప్రతిపక్షాలు జనంలోకి వచ్చి ఆందోళన చేస్తాయి. అలాగే ప్రజలలో అసంతృప్తి కూడా పెద్ద ఎత్తున ఉంటుంది. దాంతో పాటుగా పార్టీలో సైతం నాయకులు క్యాడర్ మధ్యన అంతరం అధికారంలో ఉన్న వారి ఆశలు తీరక అలకలు అపోహలు అలజడులు ఇలా సవాలక్ష సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉంటాయి. కానీ అదేమి చిత్రంలో కూటమికి మాత్రం చాలా విషయాలు కలిసి వస్తున్నాయి. రెండేళ్ళు అవుతున్నా ఇంకా మోజు మీదనే ప్రభుత్వం ఉంది. టీడీపీ తమ నాయకులతో క్యాడర్ తో కో ఆర్డినేషన్ చేసుకుంటోంది. మిత్రుల మధ్య కూడా అగ్ర స్థాయిలో విభేదాలు అయితే లేవు. ఇక విపక్షం వైసీపీ అయితే పూర్తిగా హానీమూన్ చేసుకోమని పొలిటికల్ గ్రౌండ్ అంతా వదిలేసింది. దాంతో కూటమికి ఎదురే లేదన్న వాతావరణం అయితే కనిపిస్తోంది. చర్చ అంతా కూటమి వైపు నుంచే సాగుతోంది. అసెంబ్లీలో ఎటూ విపక్షం లేదు బయట కూడా లేదన్న పరిస్థితి ఏర్పడడానికి కారణం వైసీపీ అధినాయకత్వం ఉదాశీన వైఖరులే కారణం అని అంటున్నారు.

పార్టీ పండుగతో దూకుడు : టీడీపీ క్రమం తప్పకుండా ప్రతీ ఏటా మహానాడుని పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఉంటుంది. ఇది పార్టీ క్యాడర్ కి ఎక్కడ లేని హుషార్ ని తెస్తుంది. అలాంటి సందడి సరదా మరే పార్టీలో కనిపించవు. ఈసారి నెల్లూరులో టీడీపీ మహానాడు జరుపుతోంది. దానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మధ్యనే టీడీపీ జాతీయ రాష్ట్ర స్థాయి కమిటీలని కూడా వేసింది. దాంతో పదవులు అందుకున్న వారంత మరింత జోష్ తో ఉన్నారు. ఈ క్రమంలో టీడీపీ రీ చార్జి అవుతూ స్థానిక ఎన్నికలకు ఫుల్ ప్రిపేర్డ్ గా ఉంది. మరో వైపు చూస్తే వైసీపీ శిబిరం డీలాగా ఉందని అంటున్నారు.

భారీ సభకు తయారు : ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్న వైసీపీ అధినాయకత్వం తమ పార్టీ క్యాడర్ లో కూడా హుషార్ తీసుకుని రావాలని చూస్తోంది అని అంటున్నారు. ఎపుడో 2022 లో వైసీపీ అధికారంలో ఉన్నపుడు గుంటూరు వేదికగా ప్లీనరీని వైసీపీ నిర్వహించింది. ఆ తరువాత చూస్తే నాలుగేళ్లుగా పార్టీ పండుగ అంటూ ఏదీ లేదని అంటున్నారు. దాంతో పార్టీ జనాలకు ఉత్సహం పెంచి గ్రౌండ్ లోకి పూర్తి స్థాయిలో దించడానికి వైసీపీ కూడా మహానాడు తరహాలో రాష్ట్ర స్థాయి పార్టీ సమావేశాలను నిర్వహించాలని చూస్తోంది అని ప్రచారం సాగుతోంది. అది కూడా సాధ్యమైంత తొందరగానే చేయాలని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. పార్టీ బూత్ లెవెల్ కమిటీలు తొందరలో పూర్తి అవుతాయని చెబుతున్న నేపథ్యంలో అవి పూర్తి కాగానే వైసీపీ కూడా ప్లీనరీ లాంటి భారీ సభలతో ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వస్తుందని అంటున్నారు.

పేదల కోసం ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు

ప్రతీ కుటుంబానికి సంక్షేమం : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబానికి సంక్షేమం అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం అన్నది రెండు కళ్ళుగా చెప్పారు. వాటిని బ్యాలెన్స్ చేస్తూ పాలన చేస్తున్నామని చెప్పారు అందుకే త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులను రూపొందిస్తున్నామని బాబు చెప్పారు. అదే విధంగా ఏపీలో ఉన్న అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు మధ్యతరగతి తమ ఆకలి తీర్చుకుంటున్నారు అని బాబు అన్నారు.

పేదలకు డబ్బు ఆదా : అక్కడ పరిస్థితుల మీద కూడా అధికారులు ప్రతీ రోజూ తెలుసుకోవాలని బాబు కోరారు రోజూ తనిఖీలు చేస్తూనే ఉండాలని అన్నారు. అన్న క్యాంటీన్ల విషయంలో ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. పేదలు సంతృప్తిగా భోజనం చేసేలా ఏర్పాట్లు చేశామని బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు డబ్బు ఆదా అవుతోందని బాబు చెప్పారు. వారికి మూడు పూటలా కడుపు నిండా ఆహారాన్ని అందిస్తున్నామని బాబు గుర్తు చేశారు.

తప్పు చేయాలంటే భయపడాలి : రాష్ట్రంలో మహిళలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని బాబు పోలీసు అధికారులకు సూచించారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. తప్పు చేయాలంటేనే వారు వణికిపోయే పరిస్థితి రావాలని అన్నారు. ఆ పరిస్థితి వచ్చేలా పోలీసింగ్ ఉండాల్సిన అవసరం ఉందని బాబు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో తగిన ఫోకస్ ఉండాలని ఏపీలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండాలని కోరారు.

ఉద్యాన పంటల వల్ల లాభాలు : ఇక రాష్ట్రంలోని రైతాంగానికి ఉద్యాన వన పంటల విషయంలో అవగాహన్ ఆసక్తి ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించడంతో పాటు ఉద్యాన పంటల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని అన్నారు. అదే విధంగా రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో ఏయే పంటలు వేసుకోవాలనే అంశం మీద అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని బాబు కోరారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంభించేలా రైతులలో మరింత అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయంలో రీసెర్చ్ వర్క్ మరింత పెంచాలని కూడా ఆయన దిశా నిర్దేశం చేశారు.

మేడ్ ఫర్ ఇండియా

అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీఫ్), ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీఐఐ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన ఎస్ఎంఈ ఐపీఓపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

యువగళం యాత్రే స్ఫూర్తి : తన యువగళం పాదయాత్రే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యానికి స్ఫూర్తినిచ్చిందని లోకేష్ వివరించారు. "3132 కిలోమీటర్ల పాదయాత్రలో ఎందరో ప్రజల కష్టసుఖాలు చూశాను. పెనుగొండలో కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్న పద్మావతి అనే సోదరి తన అనుభవాన్ని పంచుకుంది. కియా రాకముందు గృహిణిగా ఉన్న ఆమె, పరిశ్రమ వచ్చాక ఉద్యోగంలో చేరి నెలకు రూ.30 వేలు సంపాదిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది. ఆమె కథ విన్నాక ఉద్యోగ కల్పన ప్రాధాన్యం నాకు మరింత అర్థమైంది. ఆ ఆలోచన నుంచే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం పుట్టింది" అని లోకేష్ పేర్కొన్నారు.

పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్: గడిచిన 23 నెలల్లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని మంత్రి తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. ఇప్పటివరకు 800 ప్రాజెక్టుల ద్వారా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు కుదిరాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రూ.1.35 లక్షల కోట్ల చొప్పున పెట్టుబడులతో ముందుకొచ్చాయి. వాటికి శంకుస్థాపనలు కూడా జరిగాయి. రాయల్ ఎన్ఫీల్డ్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలతో పాటు పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం 'ఊవీజూ' ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి రాబోతోంది" అని వెల్లడించారు. ఒక పెద్ద పెట్టుబడి వస్తే దాని చుట్టూ అనేక అనుబంధ పరిశ్రమలు ఎలా వస్తాయో వివరిస్తూ 'మల్టిప్లయర్ ఎఫెక్ట్' గురించి లోకేష్ మాట్లాడారు. "విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కారణంగా, దానికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్ సరఫరా కోసం క్యారియర్ కంపెనీ శ్రీసిటీలో యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఇదే మల్టిప్లయర్ ఎఫెక్ట్," అని ఆయన వివరించారు.

అభివృద్ధి వికేంద్రీకరణే ప్రభుత్వ లక్ష్యం: 'ఒకే రాజధాని -- అభివృద్ధి వికేంద్రీకరణ' అనేదే ప్రభుత్వ విధానమని లోకేష్ స్పష్టం చేశారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నాం. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో ఆటోమొబైల్, కోస్తాలో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఫార్మా, డేటా సెంటర్లు వంటి రంగాలపై దృష్టి సారించాం. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయబోతున్నాం," అని తెలిపారు.

ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వ అండ: "మాకు గూగుల్ ఎంత ముఖ్యమో, రూ.50 లక్షల పెట్టుబడితో మొదలయ్యే చిన్న పరిశ్రమ కూడా అంతే ముఖ్యం. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు పయనిస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఒక మెసేజ్ దూరంలో ఉంటానని" భరోసా ఇచ్చారు. రాబోయే మూడు నెలల్లో కనీసం 100 ఎంఎస్ఎంఈ కంపెనీలు ఎన్ఎస్ఈలో లిస్ట్ అయ్యేలా ఎంఎస్ఎంఈ శాఖ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు లోకేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయులు, కేశినేని శివనాథ్, ఎన్ఎస్ఈ సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి కళ్యాణ ఉత్సవాలకు రూ.లక్ష విరాళం

గట్టుపల్లి సుబ్రహ్మణ్యం దంపతుల వితరణ

గుంటూరు, ఉషశ్రీ: చేబ్రోలు హనుమంత్ జయంతి మరియు కళ్యాణం సందర్భంగా లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మారుతి వరప్రసాద్ , కార్యనిర్వహణాధికారి వినయ్ లకు అందజేసిన స్థిరాస్తి వ్యాపారస్తులు వింధ్యశ్రీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం దంపతులు. చేబ్రోలు గ్రామంలో కోనేరు కొలువైయున్న ఆంజనేయ స్వామి దేవస్థానం లో గత రెండు రోజుల నుండి ఆంజనేయ స్వామి ఉత్సవాలు జరుగుతున్నాయి . సందర్భముగా సుబ్రహ్మణ్యం దంపతులు తన స్వగ్రామమైన చేబ్రోలులో జరుగుతున్న హనుమంత్ జయంతి , కళ్యాణం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఉత్సవ నిర్వహణలో భాగంగా ప్రసాదాల నిమిత్తం తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని కుటుంబ సమేతంగా నిర్వాహకులకు అందజేయడం సంతోషంగా ఉందని , గ్రామంలో జరిగే ఉత్సవాలు మరియు సాంస్కృతి కార్యక్రమాలు దైవ కార్యక్రమాల్లో అందరితో కలిసి జరుపుకోవడం మరింత సంతోషాన్ని కలగడమే కాకుండా , గ్రామస్తుల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు.

భూసారాన్ని పరిరక్షించాలి

గుంటూరు,ఉషశ్రీ: భూసారాన్ని పరిరక్షించుటకు రైతులు భాగస్వామ్యం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి పిలుపునిచ్చారు. ఆధునిక వ్యవసాయం రైతన్నకు లాభాలు తెచ్చినా అధిక దిగుబడుల లక్ష్యముగా రసాయనిక ఎరువుల వినియోగం నేల స్థితిగతులను మార్చేస్తుందని పేర్కొన్నారు. నేలల్లో చౌడు పెరుగుతుందని, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని సాగుభూమి క్రమంగా కోల్పోతుందన్నారు. భూసారాన్ని పరిరక్షించుటకు పచ్చిరొట్ట పైర్లు – జనుము, జీలుగ, పిల్లిపెసరలను సాగు చేయాలని సూచించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పచ్చిరొట్ట పైర్లను 40 – 50 రోజుల వరకు సాగు చేసి 50 శాతం పూత దశలో భూమిలో కలియదున్నినప్పుడు రసాయనిక ప్రక్రియ జరిగి భూమిలోని పోషకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటిలో ఉండే సేంద్రీయ పదార్థం భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు విస్తారముగా వృద్ధి చెందటానికి సహాయపడుతుందని, నేలను గుల్ల బారే లాగా చేసి గాలి ప్రసరణ జరుగుతుందని, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని వివరించారు. పచ్చిరొట్ట పైర్లను వేసి పండించిన పంటలలో నాణ్యతతో పాటు 15–20 శాతం అధిక దిగుబడి నమోదు అవుతుందని తెలిపారు.

విదేశాలలో ఉద్యోగ అవకాశాలు:

కాకినాడ మే 14 (ఉష శ్రీ విలేఖరి) : నైపుణ్యం కలిగిన యువకులకు దుబాయ్లో ఉద్యోగావకాశాల ఽకల్పిస్తున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ ఎం ఎన్ హరేంధీర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాక్సీ డ్రైవర్ వృత్తి లో దుబాయ్ లో ఉపాధి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. పదవ తరగతి అర్హత కలిగి, 25 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులు అని తెలిపారు. దుబాయ్ లో నెలకు సుమారు లక్ష నుండి లక్షా 30 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఈ ఉద్యోగాలలో ఉంటుందని తెలిపారు.రెండుసంవత్సరాల కాంట్రాక్ట్ పైనియామకాలుజరగుతాయని, లైసెన్స్ ట్రైనింగ్ సమయం లో నెలకి సుమారు రూ.13000, వసతి ఇస్తారన్నారు. అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు, వీసా, ప్లైట్ చార్జీలతో కలిపి రూ.1 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, పాస్ పోర్ట్, బయోడేటా, విద్యా సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్పతరాలూతప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఉద్యోగాల సమాచారాన్ని సంక్షిప్తంగా తెలిపే ఒక ఫ్లయ్యర్ ను కలెక్టర్ బుధవారం ఆయన తన ఛాంబరులో విడుదల చేసారు. ఈ ఉద్యోగాలకు ధరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ, ఇంటర్వ్యూ తేదీని మే 19 గా నిర్ణయించారని, ఇంటర్వ్యూ అడ్రస్ – గవర్నమెంటు ఐటిఐ, విజయవాడ అని తెలిపారు. ఆశక్తి గల అభ్యర్థులుఆన్లైన్లో నందు నమోదుచేసుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 99888 53335, 99662 91339 నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ హరింధిర ప్రసాద్ తెలియజేసారు.

గుంటూరు బి ఆర్ స్టేడియంలో మల్టీపర్పస్ స్టేడియం

గుంటూరు,ఉషశ్రీ: గుంటూరు నగర పరిధిలోని బిఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను ఆగస్ట్ చివరికి పూర్తి చేసేలా రోజువారీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో బిఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారులు, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత స్టేడియంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ, బిఆర్ స్టేడియం పనుల వేగవంతంకు క్షేత్ర స్థాయిలో ఏ సమస్య లేనందున కాంట్రాక్టర్ తగిన కార్మికులు, సిబ్బందిని సిద్ధం చేసుకొని వేగంగా చేయాలని, జిఎంసి నుండి పర్యవేక్షణకై ఈఈ, డిఈఈ, ఏఈలకు విధులు కేటాయించామన్నారు. అభివృద్ధి పనులు నిర్దేశిత డిజైన్ మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఆగస్ట్ చివరికి పూర్తి అయ్యేలా డిఎస్డీఓ, జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష చేసి, తమకు నివేదిక ఇవ్వాలని ఈఈని ఆదేశించారు. సమావేశంలో జిఎంసి ఈఈ విష్ణు, డిఈఈ శ్రీనివాస్, క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధికి స్టాక్ మార్కెట్లే చోదక శక్తి

- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా స్టూడెంట్ స్కిల్లింగ్ అండ్ ఇన్వెస్టర్ అవేర్‌నెస్ కార్యక్రమం
- ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు
- ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్

గుంటూరు,ఉషశ్రీ: దేశ ఆర్థికాభివృద్ధిలో స్టాక్ మార్కెట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని నేషనల్ స్టాక్ ఎక్స్‌చేంజ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, ఎన్ఎస్ఈ, సెబీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్టూడెంట్ స్కిల్లింగ్ అండ్ ఇన్వెస్టర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1994లో దేశంలో కేవలం 10 నుంచి 15 లక్షల మంది పెట్టుబడిదారులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వారి సంఖ్య 13 కోట్లకు చేరిందన్నారు. అప్పట్లో భారత స్టాక్ మార్కెట్ మొత్తం విలువ రూ.3.8 లక్షల కోట్లు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం అది రూ.470 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం అమెరికా, చైనా, జపాన్ తర్వాత భారతదేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా నిలిచిందన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీలో ప్రత్యేకంగా ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ముంబైలోని ఎన్ఎస్ఈ నిపుణుల ద్వారా విద్యార్థులకు ట్రేడింగ్, ఫైనాన్షియల్ మార్కెట్లు, పెట్టుబడులు, ఈక్విటీ రీసెర్చ్‌పై శిక్షణ అందిస్తామని తెలిపారు. చిన్న స్థాయి వ్యాపారవేత్తలు కూడా ఎన్ఎస్ఈ ద్వారా నిధులు సమీకరించుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎన్ఎస్ఈ ఎమర్జ్ వేదిక ద్వారా స్టార్టప్‌లు, చిన్న కంపెనీలు ఈక్విటీ రూపంలో పెట్టుబడులు పొందవచ్చన్నారు. యువ పారిశ్రామికవేత్తలు స్టాక్ మార్కెట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనుషులు మాత్రమే భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేస్తారని, ఆ పొదుపులను ఉత్పాదక పెట్టుబడులుగా మార్చడం ఆధునిక ఆర్థిక వ్యవస్థలో కీలకమని చెప్పారు. బ్యాంకుల ద్వారా జరిగే ఆర్థిక మధ్యవర్తిత్వం, స్టాక్ మార్కెట్ల ద్వారా జరిగే నేరుగా పెట్టుబడుల విధానం గురించి ఆయన వివరించారు. 1991 ఆర్థిక సంక్షోభం తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యా యని తెలిపారు. 1992 హర్షద్ మెహతా కుంభకోణం తర్వాత పారదర్శకమైన, సమర్థవంతమైన స్టాక్ ఎక్స్‌చేంజ్ అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలోనే నేషనల్ స్టాక్ ఎక్స్‌చేంజ్ ఏర్పాటైందని చెప్పారు. ఐఐటీ బాంబేలో మెకానికల్ ఇంజనీరింగ్, ఐఐఎం కోల్‌కతాలో ఎంబీఏ పూర్తి చేసిన అనంతరం ఐడిబిఐలో చేరిన తాను, కేవలం ఏడాది అనుభవంతో ఎన్ఎస్ఈ నిర్మాణ బృందంలో పనిచేసిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అప్పట్లో సరైన టెలికమ్యూనికేషన్ సదుపాయాలు కూడా లేని పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కంప్యూటరైజ్డ్ ట్రేడింగ్ వ్యవస్థను రూపొందించడం పెద్ద సవాలుగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సెబీ కార్పొరేట్ ఫైనాన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ డీ. రాజేష్‌కుమార్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల నమ్మకమే ఆర్థిక వ్యవస్థకు బలమన్నారు. డిజిటల్ యుగంలో పెట్టుబడులు పెట్టడం సులభమైనప్పటికీ, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫేక్ ట్రేడింగ్ సలహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెబీ అనుమతి లేని సంస్థల్లో పెట్టుబడులు పెట్టొద్దని హెచ్చరించారు. అధిక లాభాల ఆశతో ఆలోచించకుండా పెట్టుబడులు పెట్టడం ప్రమాదకరమన్నారు. పెట్టుబడిదారులు తమ ఆదాయం, రిస్క్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా పెట్టుబడులు పెట్టాలని సూచించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, మార్కెట్ ధోరణులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

జలధారలో 590 పనులు ప్రారంభం

గుంటూరు, ఉషశ్రీ: జలధార – జల హారతి కార్యక్రమంలో జిల్లాలో ఇప్పటి వరకు 590 పనులు ప్రారంభం అయ్యాయని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 718 పనులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలం నాటికి అన్ని పనులు పూర్తి చేసి నీటిని నిలువ చేయుటకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని, భూగర్భ జలంగా మారాలని ఆయన అన్నారు. జిల్లాలో చెరువుల నీటి సామర్థ్యం మేరకు నీరు నిలవ జరగాల్సిందేనని అన్నారు. నీటి వసతులలోకి నీరు పారుదలకు ఏ ఆటంకం లేకుండా కాలువల్లో పూడికలు తీయాలని గట్లను బలోపేతం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులను చేపట్టడం జరుగుతుందని, సంబంధిత సిబ్బంది పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. ప్రతి చెరువు పూర్తి నీటి సామర్థ్యంతో నిండి ఉండడమే కాకుండా చుట్టుప్రక్కల ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా చూడాలని సూచించారు. ప్రజలను పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. నీటి వనరుల పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి మండలంలో చిన్న నీటి తరహా చెరువులు, వాటికి సంబంధించిన ఫీడర్ కాలువలను పునరుద్ధరించుటకు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గత ఆరు నెలల్లో భూగర్భ జలాలు, ప్రస్తుత భూగర్భ జలాలు విశ్లేషించి వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న మండలాల్లో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు జలధార జలహారతి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. కాలువలపై ఆక్రమణలు, కాలువలు మూసుకుపోవడం, లేదా పంటలు వేసి వాటిని వినియోగించడం వంటి అంశాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించి భూగర్భ జలాలు పెంచాలని అన్నారు. గొలుసుకట్టు చెరువులపైనా శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని తద్వారా వర్షాలు కురిసే సమయంలో మంచి ఫలితాలు సాధించగలమని, అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమంతంగా ముందస్తు చర్యలు

గుంటూరు,ఉషశ్రీ: డెంగ్యూ వ్యాధి నియంత్రణకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంపొందించడం, దోమల నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, డ్రోన్ ల ద్వారా యాంటీ లార్వ చర్యలు, ఫాగింగ్, నిల్వ నీటిని తొలగించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వార్డు స్థాయిలో ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది ఇంటింటి తనిఖీలు చేపట్టి దోమల పెరుగుదలకు కారణమయ్యే పరిస్థితులను గుర్తించి తక్షణ నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది డెంగ్యూ దినోత్సవం "తనిఖీ చేయండి--శుభ్రపరచండమూతపెట్టండి.అనే థీమ్‌తో నిర్వహించబడుతుందన్నారు. డెంగ్యూ వ్యాధి ఏడీస్ అనే దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, ఇవి ప్రధానంగా ఇళ్లలో నిల్వ ఉండే శుభ్రమైన నీటిలో పెరుగుతాయన్నారు. కావున ప్రజలు తమ ఇళ్ల పరిసరాలలో ఉన్న కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చెక్కలు, పాత టైర్లు, ఫ్రిజ్ ట్రేలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి ఒకసారి నీటి నిల్వ పాత్రలను తనిఖీ చేసి శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులు, డ్రమ్ములు, బిందెలకు తప్పనిసరిగా మూతలు పెట్టాలని కోరారు. వ్యక్తిగత జాగ్రత్తల్లో భాగంగా పూర్తి చేతులకు దుస్తులు ధరించాలని, దోమతెరలు ఉపయోగించవచ్చని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, వైద్యుల సూచనలు లేకుండా స్వయంగా మందులు వాడకూడదని హెచ్చరించారు. ఈ దినోత్సవం సందర్భంగా వార్డు సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వాణిజ్య పన్నుల వసూళ్లలో లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలి

- 2026-27 సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల లక్ష్యం
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: (ఉషశ్రీ)మే 14: జిల్లాలో వివిధ రంగాల నుండి రావలసిన వాణిజ్య పన్నులను వేగవంతంగా వసూలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం వశిష్ఠ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు నిర్దేశించిన రూ.485 కోట్ల లక్ష్యానికి 85.41 శాతం వసూళ్లు సాధించామని, వృత్తి పన్ను వసూళ్లలో 86.72 శాతం సాధనతో రాష్ట్రంలో జిల్లా తొమ్మిదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ లక్ష్యంలో భాగంగా వృత్తి పన్ను ద్వారా రూ.16.65 కోట్లు, ఇతర బకాయిల ద్వారా రూ.40.61 కోట్లు, వ్యాట్ పాత చలాన్ల ద్వారా రూ.35.42 కోట్ల వసూళ్ల లక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. లక్ష్య సాధనలో అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో నమోదైన పీహెచ్‌సీలు, ఎంపీడీవోలు, దేవాలయాలు తదితర శాఖలు ప్రతి నెల 10వ తేదీలోపు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వసూళ్లు లేకపోయినా 'నిల్ రిపోర్ట్' తప్పనిసరిగా పంపాలని సూచించారు. లాయర్లు, బార్ అసోసియేషన్ల నుంచి వృత్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జీఎస్టీ అమలులో భాగంగా నకిలీ సంస్థలు, ఉనికిలో లేని పన్ను చెల్లింపుదారులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టామని తెలిపారు. క్షేత్రస్థాయి తనిఖీలలో కొన్ని సంస్థలు పేర్కొన్న చిరునామాల్లో లేకపోవడం, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకపోవడం గుర్తించామని, ఏపీ జీఎస్టీ చట్టం-2017 ప్రకారం సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 45 జీఎస్టీ రిజిస్ట్రేషన్లు, 56 వృత్తి పన్ను రిజిస్ట్రేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు తదితర రంగాల సమాచారంతో ఈ నమోదులు చేపట్టినట్లు చెప్పారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంతో మరిన్ని నమోదులు పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో బంగారం వ్యాపారులు జీఎస్టీ నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ శాఖల నుంచి కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు, చెల్లించిన బిల్లుల వివరాలను సేకరించి జీఎస్టీ రిటర్నులతో సరిపోల్చి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుపాలెం బీచ్ ప్రాంతంలోని రిసార్టులకు వృత్తి పన్ను నమోదు, నిబంధనల అమలుపై నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్ 2026 మధ్య జిల్లాలో రూ.3.67 కోట్ల బకాయిలు వసూలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ బి.నాగార్జున రావు, డిప్యూటీ కమిషనర్ కె.పి. శైలజ శ్రీ, సహాయ కమిషనర్లు డి.సాంబశివరావు, ఏ.వి. శ్రీనివాస్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జీ.పిచ్చయ్య, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీపీఓ వై.దోసి రెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యూ అధికారి శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయం ఏవో భావన, డీఎస్పీ రఘువీర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో చర్యలు

- ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే అర్థవంతమైన పరిష్కారం అందించాలి
- ఫిర్యాదుల పరిష్కారంలో నూరు శాతం అర్జీదారుల సంతృప్తి సాధనకు అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

భీమవరం:(ఉషశ్రీ) మే 14: పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఇప్పటికే పరిష్కరించిన దరఖాస్తులపై అర్జీదారుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పలువురు అర్జీదారులతో గురువారం ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కార స్థాయిని సమీక్షించారు. ఈ సందర్భంగా భీమవరం పట్టణంలోని చిన్నఅమిరం ప్రాంతానికి చెందిన గుడిమెట్ల పెద్ద వీరభద్రుడు, తమ్మ వెంకట మహాలక్ష్మిలతో విడివిడిగా మాట్లాడగా భూమి విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాల సవరణకు దరఖాస్తు చేసుకున్నామని, సంబంధిత అధికారులు సమస్యను చక్కగా పరిష్కరించారని వారు తెలిపారు. తుందుర్రు గ్రామానికి చెందిన గన్ని వెంకటేశ్వరరావుతో మాట్లాడిన సందర్భంగా విద్యుత్ వోల్టేజ్ హెచ్చుతగ్గులపై చేసిన ఫిర్యాదును అధికారులు వెంటనే పరిష్కరించారని, ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందుతున్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. భీమవరం బుధవారం మార్కెట్ ప్రాంతానికి చెందిన జవ్వాది పద్మశ్రీ ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు జమ కాలేదని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన వారం రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ కావడంతో పాటు మరో సిలిండర్ కూడా బుక్ చేసుకున్నట్లు పేర్కొంటూ సంతోషం వ్యక్తం చేశారు. వీరమ్మ పార్క్ ప్రాంతానికి చెందిన ధనుకొండ ప్రసన్న శ్రీ స్థల వివాద పరిష్కారంలో అధికారులు చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెంప గ్రామానికి చెందిన సానబోయిన పద్మావతి భూమి అక్రమ స్వాధీనంపై చేసిన ఫిర్యాదును అధికారులు పరిష్కరించిన విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఉండి మండలం ఉనుదుర్రు గ్రామానికి చెందిన బండి పావనితో మాట్లాడిన సందర్భంగా తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును అధికారులు పరిష్కరించి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయని పేర్కొన్నారు. యలమంచిలి మండలం కలగంపూడి గ్రామానికి చెందిన పొట్టూరి సీతారామరాజు డ్రెయిన్‌పై ఆక్రమణ తొలగింపుకు చేసిన ఫిర్యాదును రెవెన్యూ శాఖ సమర్థవంతంగా పరిష్కరించిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని అధికారులు సున్నితంగా, బాధ్యతాయుతంగా పరిశీలించాలని సూచించారు. కేవలం దరఖాస్తు ముగింపు కాకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

పారదర్శకంగా, వేగవంతంగా రీ-సర్వే పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

యలమంచిలి: (ఉషశ్రీ)మే 14: రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం యలమంచిలి మండలంలోని ఇలపకుర్రు గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. భూముల సర్వే, సరిహద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదుపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఏనుగువానిలంక గ్రామంలో నిర్వహిస్తున్న గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతు భూమి సరిహద్దులను గుర్తించి, స్వయంగా రైతు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా మరియు కోనసీమ జిల్లా మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. అలాగే ఇలపకుర్రు గ్రామ పరిధిలోని పెరుగులంక భూములను పరిశీలించి, ఆ భూములకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం లక్ష్మీపాలెం గ్రామంలోని పంట పొలాలను సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు. ఇంకా ధాన్యం పట్టుబడి జరగకపోవడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లక్ష్మీపాలెంలో పుష్కర్ ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రదేశాన్ని పరిశీలించి, సంబంధిత నిర్మాణ ప్రతిపాదనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యలమంచిలిలోని మారుతి సోమేశ్వర రైస్ మిల్లును తనిఖీ చేసి, ధాన్యం బస్తాలతో వచ్చిన ట్రాక్టర్లలో లోడ్లు దిగుమతి కాకపోవడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు, జిల్లా భూ సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ జి.ఎన్.వి. పవన్ కుమార్, ఆర్.ఎస్.డి.టి పి.డేవిడ్సన్, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివదేవుని చిక్కాల గ్రామంలో ఇళ్ల స్థలాల లేఅవుట్ పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

పాలకొల్లు: (ఉషశ్రీ)మే 14: జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేదలకు కేటాయించిన 43.52 ఎకరాల భూమికి సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి, ఇళ్ల స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శివదేవుని చిక్కాల గ్రామంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో 18 గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కోసం 1,976 ఇళ్ల ప్లాట్లు సిద్ధం చేయగా, అందులో 1801 మంది లబ్ధిదారులకు ఇప్పటికే ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసినట్లు అధికారులు వివరించారు. లబ్ధిదారులకు స్థలాలు కేటాయించినప్పటికీ ఇంకా అనేక చోట్ల గృహ నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతే, అటువంటి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇంకా గృహాలు నిర్మించని లబ్ధిదారుల వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా మంజూరు చేయవలసిన ఇళ్ల స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ పర్యటనలో ఆర్డీవో దాసిరాజు, హౌసింగ్ ఈఈ రమణారావు, తహసిల్దార్ వై.కృష్ణ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడు కార్యక్రమం పై పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించినఎమ్మెల్యే ముత్తుముల.

గిద్దలూరు,ఉషశ్రీ. గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న మినీ మహానాడు ఏర్పాట్లపై గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి మహానాడు అనేది కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం అని, పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తల త్యాగాలు, కృషి, నిబద్ధతతోనే పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర వేదిక అని, ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం నుంచి కార్యకర్తలు భారీగా పాల్గొనేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

సిలిండర్ల డోర్ డెలివరీ పెంచాలి

గుంటూరు, ఉషశ్రీ: ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ సంఖ్య పెంచాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. జిల్లాలో నిత్యవసర వస్తువుల ధరలపైన, ఎల్.పి.జి, రేషన్ పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అయిల్ కంపెనీలు అదనపు సంఖ్యలో సిలిండర్లు సరఫరా చేయాలని, ఏజెన్సీలు రోజువారీ డెలివరీ సంఖ్యను ఎక్కువగా పెంచాలని అన్నారు. జిల్లాకు ఎక్కువగా సిలిండర్లు కేటాయించినందువలన గత రెండు నెలలుగా రోజువారి ఎక్కువగా పంపిణీ చేయుట వలన జిల్లాల్లో పెండెన్సీని తగ్గించడం జరిగిందని చెప్పారు. అందరి సహకారంతో వినియోగదారులకు సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది కలగకుండా చేయుటకు కృషి చేయాలని కోరారు. ఎటువంటి అవకతవకలు పాల్పడకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు. నిత్యావసరులకు సరుకులకు సంబంధించి గడిచిన మూడు నెలల ధరలు, ధరలలో వచ్చిన మార్పునకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. గత మూడు నెలలతో పోల్చి చూడగా ప్రస్తుతము వంటనూనెల ధరలలో పది రూపాయలు తగ్గుదల కనిపించిందన్నారు. మిగిలిన నిత్యావసర వస్తువుల ధరలన్ని నిలకడగానే ఉన్నాయని చెప్పారు. వంటనూనెల ప్యాకెట్టు విషయమై వినియోగదారుల అవగాహన నిమిత్తం, ప్రతి దుకాణదారుడు ధరల పట్టికలో ప్యాకెట్టు బరువును ఖచ్చితముగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ పంపిణీ పై ఐ వి ఆర్ ఎస్ సర్వేలో గుంటూరు జిల్లా మంచి స్థానంలో ఉందన్నారు. కొంతమంది డీలర్లు ఇంకా మెరుపు పడాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. కార్డుదారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, వారు పనితీరును మెరుగుపరుచుకొనుటలో అలసత్వము వహించరాదని స్పష్టం చేశారు. డీలర్లు కార్డుదారులకు సక్రమముగా రేషన్ పంపిణీ చేయాలని, మర్యాద పూర్వకముగా ప్రవర్తించాలని ఆదేశించారు. జిల్లాల్లో ఇంకా 20,900 మంది వన్ఎన్ ప్రక్రియ జరగలేదని త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయుటకు అవగాహన కల్పించాలని అన్నారు. డీలర్లు రేషన్ పంపిణీ సక్రమంగా చేయాలని, ఏమైనా అక్రమ వ్యాపారము చేస్తున్నట్లు గుర్తిస్తే తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి, మార్కెటింగ్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్, పప్పుల, వంటనూనెలు, బియ్యం వ్యాపారస్తుల ఆసోసియేషన్స్, రైతు సంఘాలు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థి కి నగదు పారితోషికం

భీమునిపట్నం, ఉష శ్రీ: భీమిలి నియోజక వర్గంలో పరిధిలో 20 వ తరగతి లో అత్యధికముగా మార్కులు సాధించిన నాగవంశం విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. జిల్లా నాగవంశ సంఘం కార్యదర్శి నల్లి రవి కిరణ్ 25 మంది ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం చేపట్టారు. శుక్రవారం చిట్టివలస విశ్వం గ్రాండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో 25 మంది మెరిట్ విద్యార్థులకు సత్కరించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ ఎర్రబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాగవంశ పెద్దలు రామానాయుడు, ఎర్నెంటీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో కొనసాగుతున్న యోగా శిక్షణ తరగతులు

విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటుచేసిన దొడ్డ సురేష్ రెడ్డి

ఉష శ్రీ : కనిగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల కోసం ఉచిత యోగా శిక్షణ తరగతులు ఘనంగా కొనసాగుతున్నాయి. వేసవి సెలవులను పురస్కరించుకుని విద్యార్థుల శారీరక మరియు మానసిక వికాసమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణకు తొలి రోజు నుంచి పిల్లల నుంచి విశేష స్పందన లభించింది. తెల్లవారుజామున ఆరు గంటలకే విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాఠశాలకు చేరుకుని శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా యోగా కోచ్ జవహర్ మాట్లాడుతూ ప్రాచీన భారతీయ కళ అయిన యోగా ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని, విద్యార్థులు తమ సెలవు సమయాన్ని వృధా చేయకుండా ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు ప్రాణాయామం, సూర్య నమస్కారాలు మరియు వివిధ రకాల ఆసనాలపై అవగాహన కల్పించి సాధన చేపిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 50 మంది పిల్లలు శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా గురువారం కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం యువత అధ్యక్షులు దొడ్డ సురేష్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు యోగ సాధన ద్వారా శారీరిక మానసిక, దృఢత్వం, ఏకాగ్రత ఈ సాధన ద్వారా లభిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డా. ఎన్‌టీఆర్ వైద్య సేవతో ఆరోగ్య భద్రత: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ మే 14 (ఉష శ్రీ) డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఎంప్యానెల్ చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నగదు రహిత నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం తో పాటు, వైద్య ఖర్చుల భారం నుంచి ఆర్థిక భద్రత కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 5,81,282 (బీపీఎల్) ఆరోగ్య కార్డులు ఉన్నాయని.. 2022, ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30 వరకు 89,168 సర్జరీలు లేదా లథెరపీలు నిర్వహించినట్లు వివరించారు. డా. ఎన్‌టీఆర్ వైద్య సేవకు సంబంధించి 30 ప్రభుత్వ, 66 ప్రైవేటు మొత్తం 96 ఎంప్యానెల్డ్ ఆసుపత్రులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రుల్లో లబ్ధిదారులు ఆరోగ్య సేవలు పొందడంలో వైద్య మిత్రలు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి డా. జె.సుమన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అక్వా సాగుపై ఫిర్యాదు

అల్లవరం, మే 14 (ఉష శ్రీ ప్రతినిధి) : మండల పరిధిలోని గోడిలంక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ రెవిన్యూ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన "వన్ మంత్ –వన్ విలేజ్ కార్యక్రమంలో గ్రామంలోని పలు సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేశారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అధికారి, తహసీల్దార్ తో పాటు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమక్షంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ ఎస్ రమణ గ్రామస్తుల సామూహిక ఫిర్యాదును అందజేశారు. ?ఈ సందర్భంగా తులసి దుర్గారావు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 1800 మంది జనాభా నివసిస్తున్నారని, ప్రస్తుతం గ్రామంలో ప్రభుత్వ పరిపాలన గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ అక్వా సాగు విచ్చలవిడిగా సాగుతోందని పేర్కొన్నారు. పంట కాలువల సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా అక్వా సాగు చేస్తూ, ఆ వ్యర్థాలను నేరుగా కాలువల్లోకి వదలడం వల్ల వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని ఉప్పునీటి బోర్లు విచ్చలవిడిగా వేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమై, కొబ్బరి తోటలు పాడవుతున్నాయని. పశువులకు తాగడానికి కూడా మంచి నీరు దొరకడం లేదని. అక్వా వ్యర్థాల విషవాయువుల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని ఆంజనేయ స్వామి గుడి నుండి పెనుమాల వారి పేట పంచాయతీ చెరువు వరకు 'నీటిసార్వ' ప్రాంతాన్ని దళారులు ఆక్రమించి అక్వా సాగుకు సిద్ధం చేస్తున్నారు. ఈ అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిని దళారులు, పెత్తందారులు బెదిరిస్తూ, రోడ్లకు అడ్డుకట్టలు వేస్తూ మా రోడ్లు పై తిరగనివ్వడం వీలు లేదని అడ్డుపడుతున్నారని అధికారుల దృష్టికి అయన తీసుకెళ్లారు. ?గ్రామంలో కొత్తగా అక్వా సాగుకు ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని నిబంధనలు ఉల్లంఘించిన చెరువుల అనుమతులను రద్దు చేసి, అక్రమ ఉప్పునీటి బోర్లను మూసివేయాలని నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేసిన వారి పై చర్యలు తీసుకోవాలని. చేపలు చెరువులు పేరుతో పర్మిషన్లు తీసుకొని అక్వా సాగు చేస్తూ పంట కాల్వలను ధ్వంసం చేస్తున్న వారి పర్మిషన్లు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ?గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే అధికారులు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పిర్యాదు దారులపై ?బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లకు కొత్త రూల్

పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు

గుంటూరు, ఉషశ్రీ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు సంబంధించి కొత్త రూల్ వచ్చేసింది. ఇకపై టీచర్లకు పదోన్నతుల్లో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) తప్పనిసరి చేసింది. స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2 ప్రమోషన్లకు టెట్ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పాఠశాలవిద్యాశాఖ ఆదేశాలిచ్చింది. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధించే టీచర్లు ఉద్యోగంలో ఏ రోజు చేరినా ప్రమోషన్ సమయంలో మాత్రం ఎన్‌సీటీఈ నిబంధనలు పాటించాల్సిందే. ఏపీలో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల కోసం టెట్‌కు సంబంధించిన మార్గదర్శకాలను సుప్రీం కోర్టు ఆదేశాలతో గతేడాది అక్టోబ్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా టెట్ కాలమ్‌ను సర్వీసులో ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల సీనియారిటీ జాబితాలో చేరుస్తారు. సీనియారిటీ జాబితాలో టెట్ మార్కులు, ఏపీటెట్, సీటెట్‌లో అర్హత సాధించారా? లేదా? ఏపీటెట్‌లో ఏ పేపర్‌లో అర్హత సాధించారు? పేపర్-2లో అర్హత సాధించి ఉంటే సబ్జెక్టు, మాధ్యమం వివరాలను చేరుస్తారు. సర్వీస్‌లో ఉన్న టీచర్లకు గతేడాది టెట్ రాసే అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు టీచర్ల ప్రమోషన్లలో ఎన్‌సీటీఈ నిబంధనలను ప్రస్తావించారు. గతేడాది సుప్రీంకోర్టు టీచర్లకు టెట్ అర్హత తప్పనిసరి అని తీర్పు ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న 31 మంది ఉపాధ్యాయులకు, సీమ్యాట్ కాంట్రాక్ట్ లెక్చరర్ సతీష్‌రెడ్డికి ప్రభుత్వం బంపరాఫర్ ప్రకటించింది. వీరు ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టుర్కు సందర్శనకు వెళ్లనున్నారు. వీరందరి ఫిన్లాండ్ టూర్‌కు ఏపీ ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 31మంది టీచర్లు, సీమ్యాట్ కాంట్రాక్ట్ లెక్చరర్ సతీష్‌రెడ్డితో పాటుగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియాలు ఆగస్టు 17 నుంచి 26 వరకు ఫిన్లాండ్‌లో పర్యటిస్తారు. ఫిన్లాండ్‌లో ప్రాథమిక విద్యపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు అధ్యయనం చేయనున్నారు. ఈ టీమ్ పర్యటన ముగిసిన తర్వాత వారంలోగా ఫిన్లాండ్ పర్యటనకు సంబంధించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఏపీలో ఫిన్లాండ్ విద్యా విధానంలోని ఏఏ అంశాలను అమలు చేయవచ్చో స్పష్టంగా నివేదికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ బృందానికి సూచించింది.

ఏపీలో మరో రెండు నగరాలు గ్రేటర్ సిటీగా మార్పు

138 పంచాయతీలు విలీనం, బిగ్ అప్డేట్

గుంటూరు, ఉషశ్రీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు నగరాలను 'గ్రేటర్' హోదాకు మార్చబోతోంది. విజయవాడ, తిరుపతి నగరాల గ్రేటర్ ప్రతిపాదనలకు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం రెండు నగరాల విస్తీర్ణం పెంచేందుకు.. 10 మండలాల్లోని 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోకి మరో 64 పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో జనగణన పూర్తయ్యేలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాస్తవానికి గ్రేటర్ నగరాల ప్రతిపాదనలపై ఇప్పటికే నిర్ణయం తీసుకోవాల్సింది కానీ జనగణన కారణంగా పక్కన పెట్టారు. విజయవాడ గ్రేటర్ సిటీ ప్రతిపాదనలో భాగంగా ఆ మండలాల్లో ఉన్న 75 పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేయాలని 2014-2019 మధ్య ప్రతిపాదనలు వచ్చాయి. కానీ గత ఐదేళ్లు ఈ ప్రతిపాదనల్ని పక్కన పెట్టారు. కూటమి ప్రభుత్వం తాజాగా ఈ ప్రతిపాదనల్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. విజయవాడ గ్రేటర్ కార్పొరేషన్ ఏర్పాటైతే కేంద్రం నుంచి నిధులు కూడా వస్తాయి.. అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది.. అందుకే ఈ ప్రక్రియన వేగవంతం చేయనున్నారు. విజయవాడలోకి ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న ఎన్నో గ్రామాలు, పట్టణాలు కలిసిపోయాయి.. కానీ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల హోదాలోనే ఉన్నాయి. అందుకే అభివృద్ధికి అవకాశం లేకుండా పోయింది. అందుకే విలీన ప్రక్రియను పూర్తిచేసి విజయవాడను గ్రేటర్ కార్పొరేషన్‌గా మార్చాలని భావిస్తున్నారు. తిరుపతిని గ్రేటర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు, గ్రామాల విలీనానికి సంబంధించి గతేడాది తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలాల్లోని 64 గ్రామాలను గ్రేటర్ తిరుపతిలోకి విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే మంగళం, అవిలాలలు తిరుపతి నగరంలో కలిసిపోయాయి.. అవి పంచాయతీలుగా ఉండటంతో అభివృద్ధి పనులు నిలిపోయాయి. ప్రతిపాదించిన గ్రామాలతో పాటుగా నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. విలీన ప్రక్రియపై త్వరలోనే క్లారిటీ వస్తుంది అంటున్నారు. గ్రేటర్ విశాఖపట్నంలోకి 64 గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఈ గ్రామాలు ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ఉన్నాయి. తాజాగా ప్రతిపాదించిన గ్రామాల్లో 60శాతం నగరంలో కలిసిపోయాయి. అందుకే ఈ పంచాయతీలను గ్రేటర్ పరిధిలోకి తీసుకుంటే మరింత అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా గ్రామాల విలీనం చాలా ముఖ్యమని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి, భీమిలి, గాజువాక మున్సిపాలిటీలు గ్రేటర్ విశాఖపట్నంలో విలీనమైన తర్వాతే అభివృద్ధి చెందాయని చెబుతున్నారు. మొత్తం మీద విజయవాడ, తిరుపతి గ్రేటర్ సిటీలుగా మారబోతున్నాయి.. విటు గ్రేటర్ విశాఖపట్నంలో మరికొన్ని గ్రామాలు విలీనంకానున్నాయి.

టీడీపీ అంటే ప్రజల హృదయ స్పందన

గుంటూరు, ఉషశ్రీ : టీడీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని ప్రతి వ్యక్తి హృదయ స్పందన అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకర్గానికి సంబంధించి మహానాడు కార్యక్రమం స్థానిక శ్రీ కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 40-45 సంవత్సరాలుగా దేశంలో నిలకడగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు దేశంలో వస్తున్న పెట్టుబడుల్లో దాదాపు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం గర్వకారణమని అన్నారు. కార్యకర్తలు పదవులు, గుర్తింపు కోరుకోవడం సహజమని, అభివృద్ధి ప్రయోజనం ప్రతి కార్యకర్త కుటుంబానికీ చేరుతుందని తెలిపారు. కార్యకర్తలకు అవసరమైనప్పుడు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. గుంటూరులోనూ రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, గుంటూరును అమెరికాలోని ఒక ఆధునిక నగరంలా తీర్చిదిద్దాలనేదే లక్ష్యమని తెలిపారు.

గుంటూరు తూర్పు రూపురేఖలు మార్చేశాం: ఎమ్మెల్యే నసీర్: ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ తో సూపర్ హిట్ కొట్టాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ వంటి పథకాలు ప్రజల జీవన స్థితిగతులను మార్చే కార్యక్రమాలుగా నిలిచాయన్నారు. వందల కోట్ల రూపాయలతో వీధివీధికీ అభివృద్ధి తోరణాలు కట్టామని, మురుగుతో ముక్కు మూసుకునే కాలనీలను సైతం అద్దంలా మార్చామని తెలిపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నందివెలుగు బ్రిడ్జిని పూర్తి చేస్తున్నామని, పీపీపీ మోడ్ లో మానస సరోవరాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. చిన్నపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్న పరిస్థితుల్లో మొండిగేటు వద్ద వెంట్ విస్తీర్ణం పెంచేందుకురూ.8 కోట్లతో నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. వంద కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు. పైపులైన్ల నిర్మాణం వంటి పనులు పూర్తి చేశామని, మరో రూ.80 కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. నియోజవర్గంలో ఇప్పటి వరకు రూ.11 కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు. మోతీలాల్ నగర్ వాసులకు చెప్పిన విధంగా వారి అండగా నిలిచామన్నారు. ఆటోనగర్ లో సౌకర్యాల నుంచి రోడ్ల నిర్మాణం వరకు ప్రతి అంశంలోనూ చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. అంజుమన్ స్కూల్ లో కేంద్ర మంత్రి పెమ్మసాని సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ తరగతి గదుల నిర్మాణం కోసం రూ.30 లక్షలు కేటాయించామని చెప్పారు. దీంతోపాటు మధ్యాహ్న భోజనం పథకం, సురక్షితమైన మంచి నీటి కోసం ఆర్వో ప్లాంట్, ఎన్సీసీ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, ఏపీఐఐసీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, భాష్యం రామకృష్ణ, తూర్పు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు రాఘవేంద్ర, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, టీడీపీ నాయకులు దాసరి రాజా మాస్టర్ , చిట్టాబత్తుని చిట్టిబాబు గకి, మద్దిరాల మ్యాని కి, అబ్లూరి మల్లి గారికి, మరియు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చమురు, గ్యాస్ సంక్షోభానికి మోడీ చంద్రబాబు విధానాలే కారణం

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

విశాఖపట్నం ఉష శ్రీ : దేశంలోని చమురు, గ్యాస్ సమస్యలకు కారణం ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, వారు ఉపదేశాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం డాబా గార్డెన్స్, అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ మాటలతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని పరోక్షంగా మోడీ చెప్పారన్నారు. తమ తప్పిదాల వల్ల సృష్టించిన సమస్యలకు ప్రజలను బాధితులను చేయడం సరికాదన్నారు. బంగారం కొనొద్దని చెప్పే ముందు ఆ బంగారు పనులపై ఆధారపడి బతుకున్న కార్మిక కుటుంబాల గురించి ఆలోచించడం లేదన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయాలని చెబుతున్న మోడీ దానివల్ల వచ్చే పర్యవసానాలు, ఆహార భద్రత వంటి పెరగబోయే సమస్యలను గుర్తించడం లేదన్నారు. భవిష్యత్ లో ఎరువులు సరఫరా చేయలేమని, చమురు, గ్యాస్ ధరలు పెరుగుతాయని హెచ్చరించేలా మోడీ మాటలు ఉన్నాయన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడి బాధ్యత వహించాలన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడితో చమురు సరఫరాను అమెరికా దిగ్బంధించడంతో భారత్ తీవ్రంగా నష్టపోతుందని, అయినా మోడీ మాట్లాడకపోవడం విచారకరమన్నారు. విశ్వ గురువులా కాకుండా మోడీ విశ్వ బానిసలా మోడీ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. దిగ్బంధనం ఎత్తివేయాలని అమెరికాను మోడీ హెచ్చరించి ఈ సమస్యకు పరిష్కారం చూడాలన్నారు. నీట్ పరీక్ష పత్రాలు లీక్ అవ్వడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, నీట్ ను నిర్వహించే సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడంతో తప్పుడు పద్ధతులకు ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్పడుతున్నాయన్నారు. పరీక్ష రద్దు వల్ల నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే వంద రోజుల్లో పంచ గ్రామాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా మరమ్మతులు, నిర్మాణాలు చేసుకోకుండా వేధించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే జోక్యం చేసుకుని పంచ గ్రామాల సమస్యను పరిష్కరించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆధునీకరణకు అవసరమైన పది వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆధునీకరణతో పాటు గనులు కేటాయించి, ఖాళీలు భర్తీ చేస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ అత్యంత అభివృద్ధి కరంగా నడుస్తుందన్నారు. ఇందుకు మోడీ పై పవన్ చంద్రబాబులు ఒత్తిడి తేవాలన్నారు. విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని స్థానిక ప్రజల భూములను ప్రభుత్వం కొల్లగొడుతు తుందన్నారు. రైతులు,డి పట్టా దారులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించకుండా భూములు సేకరించడం సరికాదన్నారు. రైతులకు అన్యాయం చేసే తప్పుడు చర్యలను తాము అంగీకరించమని, రైతుల తరపున పోరాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో సీపీయం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.జగన్ పాల్గొన్నారు.

నోయిడా కార్మికులకు సంఘీభావం తెలిపిన వారిపై కేసులు ఎత్తివేయాలి

విశాఖపట్నం ఉష శ్రీ : నోయిడా కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపిన కార్యకర్తలపై జాతీయ భద్రతా చట్టం (ఎన్ ఎస్ ఏ) కింద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రజా విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పీపుల్ అగెనెస్ట్ స్టేట్ రిప్రెషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన జరిగింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కనీస వేతనం, ఎనిమిది గంటల పని దినం వంటి కనీసం డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన చేసిన కార్మికులకు, మద్దతు తెలిపినందుకు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోయిడా హింస కేసులో ప్రముఖ జర్నలిస్టు సత్యం వర్మ, స్టూడెంట్ యాక్టివిస్ట్ ఆకృతిలతో సహా ఏడుగురు కార్యకర్తలని అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. శాంతియుతంగా తమ నిరసన కొనసాగించాలని కార్మికులకి బోధిస్తున్న వారిపై ఇప్పటికే యూపీ పోలీసులు హత్యానేరాల కేసులు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా సత్యం వర్మ, ఆకృతిలు దేశ భద్రతకి ముప్పు అని ఆరోపిస్తూ నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ ఎస్ ఏ) కింద కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. వాస్తవానికి ప్రముఖ జర్నలిస్టు సత్యం వర్మ, నోయిడా పోరాటం జరుగుతున్న సమయంలో అక్కడ లేరని చెప్పారు. భగత్ సింగ్, అతని సహచరుల సంపూర్ణ దస్తావేజులు అన్న హిందీ పుస్తక సంపాదకుడు సత్యం వర్మ అనీ, భగత్ సింగ్ ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఆటువంటి వ్యక్తిని దేశానికి ముప్పు అనడం అని ఆయనపై ఈ కేసులు పెట్టారన్నారు. ఈ రకంగా ఉత్తర్ ప్రదేశ్ లోని ఫాసిస్టు యోగి ప్రభుత్వం న్యాయం వైపు నిలబడి సంఘీభావం ప్రకటిస్తున్న వారి గొంతులన్నింటినీ నొక్కేసే ప్రయత్నం చేస్తోందన్నారు. పెట్టుబడిదారులకి లాభాలు చేకూర్చడమే యూపీలోని ఫాసిస్టు ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాబట్టి వారిపై పెట్టిన కేసులను బేషరతుగా రద్దు చేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో న్యూ సోషలిస్ట్ ప్రాక్సిస్ (ఎన్ఎస్పి) నేత సుజన్, దిశ విద్యార్థి సంఘం అవినాష్, నీనా, నవజవాన్ భారత్ సభ పూజ, ది ఎస్సెన్స్ గ్రూప్ దేవి, సామాజిక కార్యకర్త క్షేత్రపాల్, ఫాదర్ జోస్, విద్యానంద్, ఐఎఫ్టియు నేత రామారావు పాల్గొన్నారు.

బి.ఫార్మశీలో కృత్రిమ మేధ, మిషిన్ లెర్నింగ్

భీమునిపట్నం, ఉష శ్రీ : గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ద్వారా నిర్వహిస్తున్న బిఫార్మశీ, ఎమ్.ఫార్మశీ కోర్సులకు ప్రతిష్ఠాత్మక నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) గుర్తింపు లభించిందని, ఫార్మశీ విద్యను కాలానుగుణంగా మార్పు చేయడంలో భాగంగా 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(కృత్రిమమేధ), మెషిన్ లెర్నింగ్, ఫార్మ స్యూటికల్ ఆటోమేషన్, పైథాన్ వంటి అంశాలను బిఫార్మశీ కోర్సులో భాగంగా చేస్తున్నామని స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) గుర్తింపుతో నిర్వహిస్తున్న బిఫార్మశీ, ఎమ్‌ఫార్మశీ కోర్సులను పిసిఐ సూచనలతో నూతన అంశాలతో సరికొత్తగా బోధించనున్నామని, దీనికోసం ఫార్మశీ విభాగంలో ఆత్యాధునిక కంప్యూటర్ ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో 5000కు పైగా ఫార్మశీ కళాశాలలు ఉండగా వాటిలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ బోధన, పరిశోధనా ప్రమాణాలను గుర్తిస్తూ 33వ ర్యాంకును కేంద్ర విద్యాశాఖ ఎన్.ఐ.ఆర్.ఎఫ్ లో ప్రకటించిందని తెలిపారు. అలాగే ప్రపంచ స్థాయిలో 1001వ ర్యాంకు లభించిందన్నారు. గీతం ఫార్మశీ విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి దేశంలోని 35 ఔషధ పరిశ్రమలు ప్రాంగణ నియామకాలు నిర్వహించాయన్నారు. కేంద్ర పరిశోధనా సంస్థల సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. పిసిఐ గుర్తింపుతో బిఫార్మశీ కోర్సుతో పాటు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో ఎమ్.ఫార్మశీలో ఫార్మాస్యుటిక్స్, ఫార్మ స్యూటికల్ ఎనాలసిస్, ఫార్మకాలజీ, ఫార్మ స్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మ స్యూటికల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ విభాగాలలో ప్రస్తుతం ప్రవేశాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్‌లో బైపిసి, ఎమ్‌పిసి లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా బిఫార్మశీలో ప్రవేశాలు పొందవచ్చునని, ఎంసెట్ ర్యాంక్ ఆధారంగా కూడా ప్రవేశాలు ఉంటాయన్నారు. ప్రతిభ చూపే వారికి స్కాలర్‌షిప్‌లను అందిస్తామన్నారు. బిఫార్మశీ పూర్తిచేసిన వారికి ఎమ్.ఫార్మశీలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. గీతం ఫార్మశీ కోర్సులలో ప్రవేశం పొందగోరేవారు వివరాల కోసం గీతం వెబ్‌సైట్ షషష.స్త్రఖ్ఘుఎ.వఒబ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విలేకర్ల సమావేశంలో ప్రొఫెసర్ అన్నపూర్ణ, అడ్మిషన్ల విభాగం అధిపతి అనీష్‌కుమార్, ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఉష శ్రీ పోరుమామిళ్ళ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నాగలకుంట్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిని పాలకొలను జయరాం రెడ్డి ఆక్రమణ చేశారని గ్రామవాసి బొజ్జ తిరుమలయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 464లో రహదారి ప్రక్కనే ఉన్న విలువైన 10 సెంట్ల భూమిని ఆక్రమించారన్నారు. 10 సెంట్ల స్థలానికి చుట్టూ కంచ ఏర్పాటు చేసుకుంటున్నారు అన్నారు. గ్రామంలో అందరికీ ఉపయోగపడే ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసుకుంటున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆక్రమించిన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

గొలుసు దొంగతనాల కేసు దర్యాప్తులో పురోగతి...నిందితుల బైక్ స్వాధీనం

విశాఖపట్నం ఉష శ్రీ : కంచరపాలెం, ఎయిర్పోర్టు పరిధిలో జరిగిన వరుస గొలుసు దొంగతనాల కేసుల దర్యాప్తు చురుకుగా కొనసాగుతుంది. అందరూ చూస్తుండగా చైన్ స్నాచర్లు తమ హస్త లాగనముతో మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కొని పారిపోయిన విషయం తెలిసిందే. కంచరపాలెం పరిధిలోని ఇందిరా నగర్, ఎయిర్పోర్ట్ పరిధిలోని మర్రిపాలెం జ్యోతి నగర్, పంజాబ్ హోటల్ జంక్షన్, ఎన్ఏడి కొత్త రోడ్ విమాన నగర్ ప్రాంతాల్లో ఒంటరిగా నడుచుకొని వెళ్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను, పుస్తెల తాడులను బుధవారం ఇద్దరు గుర్తు తెలియని యువకులు మోటార్ బైక్ పై వెంబడించి లాక్కొని పారి పోయిన విషయం నగరంలో కలకలం సృష్టించింది. దీంతో క్రైమ్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్ఐలు రవి కిషోర్, మారుఫ్, ప్రత్యేక బృందాలతో చైన్ స్నాచర్లను పట్టుకోవడానికి రంగంలోకి దిగగా, సంఘటన స్థలాల సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజ్ ల ద్వారా నిందితులను గుర్తించి ఫోటోలను విడుదల చేశారు. అలాగే చైన్ స్నాచింగ్ కు నిందితులు ఉపయోగించిన మోటార్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఫింగర్స్ టీం సీఐ త్రివేణి, తన సిబ్బందితో కంచరపాలెం పోలీస్ స్టేషన్కు చేరుకొని నిందితులు ఉపయోగించిన బైకును ఎస్సై రవి కిషోర్ తో కలిసి పరిశీలించారు. పశ్చిమ క్రైమ్ సీఐ చంద్రమౌళి కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

రైతు సంక్షేమమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ

ఉష శ్రీ బద్వేల్ / పోరుమామిళ్ల : దేశంలోని అన్నదాతల సంక్షేమమే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ స్పష్టం చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆమె కీలక ప్రకటనలు చేశారు చారిత్రాత్మక నిర్ణయం 2026-27 ఖరీఫ్ సీజన్‌కు 14 పంటల మీద్దా పెంపును కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మకం అని కొనియాడారు. ఆత్మనిర్భర్ కృషి దిశగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉంది. 'ఆత్మనిర్భర్ కృషి' దిశగా భారత్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పెంపు ఎంతో దోహదపడుతుంది అని సుప్రజ గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రైతులకు ప్రతి దశలోనూ మేలు జరిగేలా నిరంతరం కృషి చేస్తున్నారు. కేంద్రం మీద్దా పెంచడం రైతులకు గొప్ప ఊరట. ఇది కూటమి ప్రభుత్వాల రైతు పక్షపాత వైఖరికి నిదర్శనం అని తెలిపారు. భారీగా పెరిగిన మద్దతు ధరలు ఈ నిర్ణయం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని చైర్‌పర్సన్ సుప్రజ పిలుపునిచ్చారు.

స్టేట్ ర్యాంకులతో కొనసాగుతున్న సెయింట్ మార్క్స్ స్కూల్

ఉష శ్రీ పామూరు : ఇటీవల జరిగిన ఏ పి ఆర్ జె సి. ప్రవేశ పరీక్షల ఫలితాలు (13.05.2026) విడుదల కాగా ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 66,300 మంది హాజరు కావడం గమనార్హం. ఈ పరీక్షకు సెయింట్ మార్క్స్ విద్యార్థులు ఇద్దరు హాజరుకాగా, ఇద్దరికీ 2000 లోపు ర్యాంకులు రావడం సంతోషదాయకం. షేక్. అల్సియా స్టేట్ 1288 వ ర్యాంకు, జి. సంతోష్ రెడ్డి స్టేట్ 1790 వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు కరెస్పాండంట్ ఎం. జయకుమార్ మాట్లాడుతూ.. ఏ. పి. ఆర్. జె. సి.పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలలో మా స్కూలు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించడం హర్షణీయమని, అంతే కాదు భవిష్యత్తులో కూడా ఐఐటీ , నీట్ , నిట్ మరియు ఇతర పోటీ పరీక్షలలో కూడా మా విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తారని ఆకాంక్షించారు. తమ పిల్లలు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడంలో బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు

ప్లే ఆఫ్స్ కష్టమే ఇక..!

తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో ముంబై విజయం

201 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ముంబై ఇండియన్స్

వరుసగా ఐదో ఓటమితో కష్టాల్లో పంజాబ్ కింగ్స్

విల్ జాక్స్ మెరుపు ఇన్నింగ్స్‌తో మ్యాచ్ మలుపు

ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టం చేసుకున్న పంజాబ్

ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారుతున్న వేళ, ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్‌కు ఊహించని షాక్ ఇచ్చింది. పంజాబ్ నిర్దేశించిన 201 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై మరో బంతి మిగిలి ఉండగానే ఛేదించింది. తిలక్ వర్మ (33 బంతుల్లో 75 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. విల్ జాక్స్ (25) కూడా కీలక పాత్ర పోషించాడు. సీజన్ ఆరంభంలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్, ఇప్పుడు వరుసగా ఐదో ఓటమిని చవిచూసి ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఐపీఎల్ 2026 ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. ముంబై ఇండియన్స్ జట్టు పంజాబ్ కింగ్స్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్ ఆడిన పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసింది. చివరి ఓవర్ వరకు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచులో ఆరు వికెట్ల తేడాతో విక్టరీ నమోదు చేసింది. పంజాబ్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని మరో బంతి మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ .. 33 బంతుల్లో 75 రన్స్‌తో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. ఈ మ్యాచులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓ దశలో 140/7తో నిలిచిన పంజాబ్ కింగ్స్ స్వల్ప స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించింది. కానీ చివర్లో అజ్మతుల్లా ఒమర్జాయ్ (17 బంతుల్లో 38 పరుగులు), విష్ణు వినోద్ (8 బంతుల్లో 15 పరుగులు), జేవియర్ బార్ట్‌లెట్ (7 బంతుల్లో 18 రన్స్) సత్తాచాటడటంతో 200 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్‌కు దిగిన ముంబైకి ఓపెనర్లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 61 రన్స్ జోడించారు. అయితే స్వల్ప వ్యవధిలో ముంబై రికల్టన్, నమన్ ధీర్, రోహిత్ శర్మ వికెట్లు కోల్పోయింది. దీంతో పంజాబ్ కింగ్స్ మరోసారి రేసులోకి వచ్చింది. కానీ తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ.. పంజాబ్ విజయానికి అడ్డుగోడలా మారాడు. 33 బంతుల్లో 75 రన్స్ చేసి.. జట్టును గెలిపించాడు. విల్ జాక్స్ కూడా 10 బంతుల్లో 25 రన్స్ చేసి.. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో మరో బంతి మిగిలి ఉండగానే ముంబై 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన ముంబైకి ఇది నాలుగో విజయం. ఈ టోర్నీలో అర్ధభాగంలో ఒక్క ఓటమి కూడా లేకుండా టాప్‌లో నిలిచిన పంజాబ్.. ఇప్పుడు అనూహ్యంగా తడబడుతోంది. ఆ జట్టు ఇప్పుడు వరుసగా ఐదు మ్యాచులలో ఓడిపోయింది. టాప్-2లో నిలిచే అవకాశాన్ని సంక్లిష్టం చేసుకుంది. మిగతా రెండు మ్యాచులలో గెలిచినా.. ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగతా మ్యాచ్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

సూర్యకుమార్ ఔట్

- జస్‌ప్రీత్ బుమ్రా తొలిసారి ముంబై కెప్టెన్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై
- హార్దిక్, సూర్యకుమార్ దూరంతో మారిన జట్టు
- ప్లే ఆఫ్స్ ఆశల కోసం పంజాబ్‌కు కీలక మ్యాచ్
- ధర్మశాలలో రెండు జట్లు మార్పులతో బరిలోకి

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టుకు సరికొత్త కెప్టెన్ వచ్చాడు. హార్దిక్ పాండ్యా గాయం వల్ల, సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరం కావడంతో, స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలిసారి సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బుమ్రా బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబై జట్టులో రెండు మార్పులు జరగ్గా, ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్న పంజాబ్ కింగ్స్ మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. ముంబై ఇండియన్స్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఐపీఎల్ 2026లో రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన సమయంలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించాడు. తాజాగా ఈ ఇద్దరూ పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరం కావడంతో 13 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి జస్‌ప్రీత్ బుమ్రా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వచ్చాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బుమ్రా.. తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ కోసం ముంబై ఇండియన్స్ తమ తుది జట్టులో రెండు మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో సూర్యకుమార్ యాదవ్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు ఘజన్‌ఫర్‌ను కూడా ముంబై తప్పించింది. ఇక తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చెప్పాడు. ఈ మ్యాచ్ కోసం ఏకంగా పంజాబ్ కింగ్స్ మూడు మార్పులు చేసింది. ఇప్పటికే ముంబై ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. మరోవైపు వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిపోయిన పంజాబ్ కింగ్స్.. తీవ్ర ఒత్తిడితో ఈ మ్యాచ్ బరిలోకి దిగుతోంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో గెలవడం కీలకం.

తుది జట్లు ఇవే.. ముంబై ఇండియన్స్: ర్యాన్ రికల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, తిలక్ వర్మ, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, రాజ్ బవా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా (కెప్టెన్), రఘు శర్మ ఇంపాక్ట్ ప్లేయర్లు: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, క్రిష్ భగత్, ట్రెంట్ బౌల్ట్ పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కూపర్ కన్నోలీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), సూయాంశ్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, అర్షదీప్ సింగ్ ఇంపాక్ట్ ప్లేయర్లు: విజయ్ కుమార్ వైశాఖ్, హర్‌ప్రీత్ బ్రార్, మిచెల్ ఓవెన్, విష్ణు వినోద్, ప్రవీణ్ దూబె

సీఎస్‌కే చావు దెబ్బ

- జెమీ ఓవర్టన్ కుడి తొడ గాయంతో ఇంగ్లండ్‌కు వెళ్లాడు....
- సీఎస్కేకు ఓవర్టన్ గాయం భారీ ఎదురుదెబ్బగా మారింది
- లక్నో మ్యాచ్‌లో ఓవర్టన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు...
- ఈ సీజన్‌లో ఓవర్టన్ 10 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీశాడు
- వరుస విజయాలతో సీఎస్కే ప్లే ఆఫ్స్ రేసులో దూసుకెళ్తోంది

సీఎస్కే స్టార్ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ కుడి తొడ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ ఆడేందుకు ఇకానా స్టేడియానికి వెళ్లిన సమయంలోనే కుడి తొడ గాయంతో బాధపడ్డాడని, వెంటనే స్కాన్స్ కోసం ఇంగ్లండ్‌కు పయనమైనట్లు చెన్నై సూపర్ కింగ్స్ అధికారిక సోషల్ మీడియా పోస్ట్ చేసింది. ఈ సీజన్‌లో జెమీ ఓవర్టన్ సీఎస్కేకు కీలక ప్లేయర్‌గా మారాడు. లక్నోతో జరిగిని చివరి మ్యాచ్‌లోనూ ఓవర్టన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కి చావు దెబ్బలాంటి వార్త. ఐపీఎల్ 2026లో సీఎస్కే ఈ స్థాయికి వచ్చిందంటే సంజూ శాంసన్‌తో పాటు జెమీ ఓవర్టన్ కూడా ప్రధాన కారణం. బ్యాటింగ్, బౌలింగ్‌తో సీఎస్కేలో ఆశలు రేకెత్తించిన జెమీ ఓవర్టన్ సడెన్‌గా జట్టును వీడాడు. నిన్నటి వరకు బాగానే ఉన్న ఓవర్టన్ కుడి తొడ గాయంతో రాత్రికి రాత్రే లండన్‌కు వెళ్లాడు. ఈ విషయాన్ని సీఎస్కే అధికారికంగా ప్రకటించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ మరో రెండ్రోజుల్లో ఉందనగా.. సీఎస్కేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ కుడి తొడ గాయంతో స్వదేశానికి తిరిగి వెళ్లాడు. ఈ విషయాన్ని సీఎస్కే మే 13 బుధవారం అర్ధరాత్రి తమ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఓవర్టన్ గాయంపై మరిన్ని స్కాన్స్ అవసరమని, చికిత్స కోసం యూకేకు వెళ్తున్నట్లు సీఎస్కే తెలిపింది. అయితే, ఐపీఎల్ 2026 మిగతా సీజన్‌కు పూర్తిగా దూరమవుతాడా? మళ్లీ తిరిగి వస్తాడా? అన్న విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. చెపాక్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓవర్టన్ అద్భుత ప్రదర్శన చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. పవర్ ప్లేలో 91/1తో దూసుకెళ్తున్న లక్నో దూకుడుకు ఓవర్టన్ పగ్గాలు వేశాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని లక్నోను 203 పరుగులకు పరిమితమయ్యేలా చేశాడు. ఈ సీజన్‌లో ఓవర్టన్ పది మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు తీసుకున్నాడు. బ్యాటింగ్‌లో కూడా 158.13 స్ట్రయిక్ రేట్‌తో 136 పరుగులు నమోదు చేశాడు. ఇక ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను వరుస గాయాలు వెంటాడుతున్నాయి. నాథన్ ఎలిస్ మొదలు ఎంఎస్ ధోనీ, ఆయుష్ మాత్రే, రామకృష్ణ ఘోష్ ఇప్పుడు జెమీ ఓవర్టన్ ఒకరి తర్వాత ఒకరు గాయపడుతూనే ఉన్నారు. రామకృష్ణ ఘోష్ స్థానంలో ఇప్పటికే కర్ణాటక ఆటగాడు మెక్‌నీల్ నరోన్హాను సీఎస్కే జట్టులోకి తీసుకుంది. జెమీ ఓవర్టన్‌పై పూర్తి స్థాయి సమాచారం లేకపోవడంతో ప్రస్తుతానికి అతని స్థానంలో స్పెన్సర్ జాన్సన్‌తో బౌలింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిన చెన్నై సూపర్ కింగ్స్.. ఇప్పుడు హ్యాట్రిక్ విక్టరీలతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. 11 మ్యాచ్‌లలో 12 పాయింట్లు సాధించిన సీఎస్కే ప్లే ఆఫ్స్ రేసులో దూసుకుపోతోంది. మిగతా మూడు మ్యాచ్‌లలో రెండు గెలిస్తే సీఎస్కేకు ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కే అవకాశం ఉంది.

హీరో అవుతాడు అనుకుంటే జీరో అయిన జేకబ్ బెతెల్.. 6 మ్యాచ్‌లలో 85 పరుగులే!

ఇంగ్లండ్ యువ ఆల్‌రౌండర్ జేకబ్ బెతెల్ ఐపీఎల్ 2026లో విఫలమయ్యాడు. ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో బెతెల్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ముంబై వేదికగా భారత్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో 48 బంతుల్లోనే 105 పరుగులు చేసి జట్టు విజయం కోసం పోరాడాడు. కానీ ఈ ఐపీఎల్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. 6 మ్యాచ్‌లలో 70 బంతులు ఆడిన బెతెల్ కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఇంగ్లండ్ హీరో జేకబ్ బెతెల్.. ఐపీఎల్ 2026లో జీరో అయ్యాడు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన బెతెల్.. సగం మ్యాచ్‌లు తర్వాత ఆర్సీబీలో జాయిన్ అయ్యాడు. ఫిలిప్ సాల్ట్ గాయంతో దూరమవ్వడంతో జట్టులోకి వచ్చిన ఓపెనర్ బెతెల్, ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. విరాట్ కోహ్లితో కలిసి ఇన్నింగ్స్‌ని ఆరంభించి చెప్పుకోదగ్గ స్కోర్ కూడా చేయలేకపోయాడు. ఐపీఎల్ 2026లో జేకబ్ బెతెల్ చేసిన హైయెస్ట్ స్కోర్ 27 పరుగులు. ఆరు మ్యాచ్‌లు ఆడితే అందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. ఇంగ్లండ్ టెస్టు, టీ20 జట్టుకు వెన్నెముకగా మారిన జేకబ్ బెతెల్ ఐపీఎల్‌లో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. వరుసగా ఆరు అవకాశాలు ఇచ్చినా తనను తాను నిరూపించుకోవడంలో విఫలమయ్యాడు. ఆరు మ్యాచ్‌లలో మొత్తం కలిపి 70 బంతులు ఆడిన బెతెల్ 121.43 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లో 10 బంతుల్లో 14, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 11 బంతుల్లో 20, గుజరాత్‌పై 5 బంతుల్లో 5, లక్నోపై 5 బంతుల్లో 4, ముంబై ఇండియన్స్‌పై 27 బంతుల్లో 27, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 12 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో కేవలం మూడు సిక్సర్లు మాత్రమే నమోదుచేయగలిగాడు. 2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన జేకబ్ బెతెల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సొంతం చేసుకుంది. ఆ సీజన్‌లో ఆర్సీబీ కేవలం రెండు మ్యాచ్‌లలోనే అవకాశం కల్పించగా 55 హైయెస్ట్‌తో 67 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 తర్వాత ఇంగ్లండ్ అన్ని ఫార్మాట్లలోనూ సెంచరీ నమోదు చేశాడు. ముఖ్యంగా టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌పై జరిగిన సెమీ ఫైనల్‌లో 48 బంతుల్లోనే 105 పరుగులు చేసి జట్టును గెలిపించినంత పని చేశాడు. గాయం కారణంతో ఇంగ్లండ్‌కు వెళ్లిన ఫిల్ సాల్ట్ మళ్లీ తిరిగి వచ్చేశాడు. జేకబ్ బెతెల్ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించలేకపోవడంతో రానున్న మ్యాచ్‌లలో ఫిల్ సాల్ట్‌ను రీప్లేస్ చేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఫిల్ సాల్ట్ మొదటి ఆరు మ్యాచ్‌లలో 202 పరుగులు నమోదు చేశాడు. 78 హైయెస్ట్‌తో రెండు హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. ఫిల్ సాల్ట్ ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ ఆర్సీబీ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ అద్భుతంగా ఉంది. సాల్ట్ క్రీజులో ఉన్నంతసేపూ పవర్ ప్లేలో ఆర్సీబీ పరుగుల వరద పారించింది.

యువ నటిగా కాయదు లోహార్



దక్షిణ భారత సినీ పరిశ్రమలో యువ నటిగా కాయదు లోహార్ వేగంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. తన అందమైన తెరపై హావభావాలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసంతో కూడిన నటనతో దర్శకులు, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. మోడలింగ్ రంగం మరియు సామాజిక మాధ్యమాల ద్వారా మొదట ప్రజాదరణ పొందిన కాయదు లోహార్, తరువాత సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఈ ప్రతిభావంతమైన నటి పలు భాషల్లో ఆసక్తికరమైన చిత్రాలకు అంగీకారం తెలుపుతూ తన బహుముఖ ప్రజ్ఞను చాటుతోంది. ప్రస్తుతం దక్షిణ భారత సినీ రంగంలో ఆమె నటిస్తున్న తాజా చిత్రాలు, రాబోయే ప్రాజెక్టులు మంచి చర్చకు దారితీస్తున్నాయి. ఆమె నటన, స్టైలిష్ లుక్స్, యువతను ఆకట్టుకునే ఉత్సాహం కారణంగా అభిమానుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. నటనతో పాటు కాయదు లోహార్ తన ఫ్యాషన్ అభిరుచితో కూడా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. సంప్రదాయ దుస్తుల్లోనూ, ఆధునిక గ్లామర్ దుస్తుల్లోనూ సమానంగా మెప్పిస్తూ సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతోంది. ఆమె అందమైన ఫొటోషూట్లు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. వరుసగా ఆసక్తికరమైన సినిమాలు, పెరుగుతున్న గుర్తింపుతో కాయదు లోహార్ భారతీయ సినీ రంగంలో తదుపరి పెద్ద యువ తారగా ఎదిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఆమె మరిన్ని గుర్తుండిపోయే పాత్రల్లో మెరవాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

టాలీవుడ్ కి కొత్త కథానాయికల ఎంట్రీ!

పరిశ్రమకు ఏటా కొత్త నటీమణుల రాక సర్వసాధారణం. కానీ 2026 సంవత్సరం మాత్రం అత్యంత క్రేజీ డెబ్యూలకు వేదిక కాబోతోంది. ఈ ఏడాది టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న వారిలో వారసత్వంతో పాటు ప్రతిభ ఉన్న ముద్దుగుమ్మలు ఎక్కువగా ఉండటం విశేషం. వీరి ఎంట్రీతో టాలీవుడ్ కథానాయికల కొరత తీరుతుందని నిర్మాతలతో పాటు ప్రేక్షకులు కూడా ఆశాభావంతో ఉన్నారు. ముఖ్యంగా బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రషా తడాని టాలీవుడ్ ఎంట్రీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె గ్లామర్ , స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. సూపర్ స్టార్ కృష్ణమనవడు రమేష్ బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం అవుతోన్న -శ్రీనివాస మంగాపు రం- సినిమాతో రషా పరిచయం అవుతోంది. ఇప్పటికే అందం, అభినయంతో ఆకట్టుకుంటున్న బ్యూటీకి తొలి సినిమా సక్సెస్ అయితే మంచి పేరొస్తుంది. దీంతో కొత్త అవకాశాలకు తిరుగుండదు. అలాగే చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చిన సారా అర్జున్ పాన్ ఇండియాలో ఇప్పుడు ఎంత సంచలనమో చెప్పాల్సిన పనిలేదు. -ధురంధర్- విజయంలో అమ్మడు భాగం కావడంతో? మంచి పేరొచ్చింది. ప్రస్తుతం హిందీ పరిశ్రమలో మంచి అవకాశాలు వస్తున్నాయి. అలాగే -యూఫోరియా- వంటి సినిమాతో తెలుగులోనూ ఇదే ఏడాది లాంచ్ అయింది. ఈ సినిమా అనుకున్నంతగా సక్సస్ కాలేదు. కానీ సారాకి మాత్రం టాలీవుడ్ లో మంచి భవిష్యత్ కనిపిస్తుంది. మరో సెన్సేషన్ ఇమాన్వి ఇస్మా యిల్. ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తోన్న -ఫౌజీ- సినిమాతో ఎంట్రీ ఇస్తుంది. ఇప్పటికే ఇమ్మాన్వీ తెలుగు కుర్రాళ్లలో గుండెల్లో గుడి కట్టేసుకుంది. -ఫౌజీ- హిట్ అయితే అమ్మడి రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. అలాగే కన్నడలో 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన రుక్మిణి వసంత కూడా 2026లో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. అమ్మడి నేచురల్ యాక్టింగ్ , ఎక్స్‌ప్రెషన్స్‌కు ఇప్పటికే తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. గ్లామర్ పాత్రల కంటే పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలకే ఆమె ప్రాధాన్యత ఇస్తుండటం విశేషం. ఇప్పటికే కొన్ని తెలుగు సినిమా లకు సైన్ చేసింది. ఇలా కొత్త హీరోయిన్ల రాకతో టాలీవుడ్‌లో సరికొత్త పోటీ నెలకొనబోతోంది. వీరంతా గ్లామర్ కే పరిమితం కాకుండా బలమైన పాత్రలతో తమకంటూ ప్రత్యేక ముద్ర వేయాలని చూస్తున్నారు. 2026 చివరికల్లా వీరిలో ఎవరు? బలంగా నిలదొక్కుకుంటారో చూడాలి. అలా ఎదిగిన నాయిక అటుపై సీనియర్లతో పోటీ పడాల్సి ఉంటుంది.



సీనియర్ హీరోల ఫిట్నెస్ మంత్రం!

టాలీవుడ్ వెండితెరపై దశాబ్దాలుగా ఏలుతోన్న సీనియర్ హీరోలు వయసు పెరుగుతున్నా? తమ ఫిట్నెస్‌తో నేటి తరం యంగ్ హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. సాధారణంగా అరవై ఏళ్లు దాటిన తర్వాత విశ్రాంతి తీసుకోవాలని భావిస్తారు. కానీ తెలుగు స్టార్ హీరోలు మాత్రం అందుకు భిన్నంగా సరికొత్త మేకోవర్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యప రుస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి అప్ కమింగ్ చిత్రాల కోసం ఏకంగా 14 కేజీల బరువు తగ్గారు. దీంతో బాస్ మరింత స్మార్ట్ లుక్ లోకి వచ్చేసారు. 70 ఏళ్ల వయసులో అన్నయ్య చూపిస్తున్న అంకితభావం చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మరోవైపు నవయువకుడులా కనిపించే కింగ్ నాగార్జున ఫిట్నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. క్రమం తప్పకుండా యోగా, కఠినమైన డైట్ పాటిస్తారు. తన సినిమాల్లో యాక్షన్ సీక్వెన్స్‌లను కూడా ఎంతో సునాయాసంగా చేసేస్తుంటారు. ఆయన ఫిట్నెస్ రహస్యం ఏంటని అడిగితే? -క్రమశిక్షణ కలిగిన జీవనశైలి అని ఒక్క మాటలో చెబుతారు. సెట్స్ లో ఉన్న సినిమా సహా కొత్త ప్రాజెక్టుల కోసం నాగ్ బాడీ లాంగ్వేజ్‌ను మరింత షార్ప్‌గా మార్చుకుంటున్నారు. అలాగే నటసింహం బాలకృష్ణ కూడా మాస్ ఇమేజ్‌ను కాపాడుకుంటూనే లుక్ పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇటీవల ఆయన సినిమాల్లో కనిపిస్తున్న ఎనర్జీకి కారణం ఆయన పాటిస్తున్న ప్రత్యేక వర్కవుట్లు ఆహార నియమాలే. భారీ డైలాగులు చెప్పడంలోనే కాదు. డాన్స్‌లు , ఫైట్లలో కూడా యంగ్ హీరోలకు దీటుగా కనిపించి సత్తా చాటుతున్నారు. విక్టరీ వెంకటేష్ కూడా లుక్ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బేసిక్ గానే ఫిట్ నెస్ ప్రియుడైన వెంకీ ఇప్పుడు మరింత కేరింగ్ తో వ్యవహరిస్తున్నారు. యాక్షన్ ఓరియెంటెడ్ పాత్రల కోసం జిమ్‌లో కఠినంగా శ్రమిస్తున్నారు. తాజాగా ఆయన నటిస్తోన్న -ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 వంటి సినిమాల కోసం ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో మరింత స్లిమ్ గా కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి. ఇలా సీనియర్ హీరోలందరూ ఇలా పాత్రలు సహా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం పరిశ్రమకు సానుకూల సంకేతం. సీనియర్ హీరోల ఫిట్నెస్ ప్రయాణం వెనుక నిపుణులైన ట్రైనర్లు , పోషకాహార నిపుణుల పర్యవేక్షణ తప్పక ఉంటుంది. షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నా? ఉదయాన్నే వర్కవుట్స్ తప్పనిసరి. గ్లామర్ కోసం మాత్రమే కాకుండా? స్టామినాను పెంచుకోవడానికి ఈ నయా స్టార్లు చేస్తోన్న ప్రయత్నాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. స్టార్‌డమ్ అనేది కేవలం నటనతోనే కాదు. శారీరక దృఢత్వంతో కూడా ముడిపడి ఉంటుందని నిరూపిస్తున్నారు. వయసు అనేది అంకె మాత్రమేనని టాలీవుడ్ సీనియర్ గ్యాంగ్ మరోసారి చాటిచెబుతోంది.

ఏనికి రాని నటుడు అని అవమానించిన చోటే..!



భారతీయ చిత్ర పరిశ్రమలో మొదటి సూపర్ స్టార్ అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు రాజేష్ ఖన్నా. 1960, 70వ దశకాల్లో ఆయన సృష్టించిన ప్రభంజనం భారతీయ సినిమా చరిత్రలోనే అపూర్వం. అభిమానులు ఆయన ఫోటోలను పెళ్లి చేసుకోవడం... ఆయన కారుకు ముద్దులు పెట్టడం... రక్తం తో ప్రేమ లేఖలు రాయడం వంటివి వింటే నేటి తరం ఆశ్చర్యపోవచ్చు. కానీ ఇంతటి మహోన్నత స్థాయికి చేరుకోకముందు ఆయన ఎదుర్కొన్న అవమానాలు, విమర్శలు అన్నీ ఇన్నీ కావు. రాజేష్ ఖన్నా అసలు పేరు జతిన్ ఖన్నా. వెండితెరపై మెరవాలంటే ఆ పేరు కంటే -రాజేష్ ఖన్నా- అనే పేరు మరింత ఆకర్షణీయంగా ఉంటుందని ఆయన బాబాయ్ సూచించడంతో పేరు మార్చుకున్నారు. అయితే కెరీర్ ప్రారంభంలో ఆయనను చాలా మంది తక్కువ చేసి చూశారు. అప్పట్లో ప్రముఖ నటుడు మెహమూద్ అయితే ఏకంగా రాజేష్ ఖన్నాను ఒక -ఫాల్తూ యాక్టర్- (పనికిరాని నటుడు) అని విమర్శించడమే కాకుండా అతడు ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం కష్టమని ఎద్దేవా చేశారు. కానీ కాలక్రమేణా తన నటనతో అందరి నోళ్లు మూయించి భారతీయ సినిమా గతిని మార్చేశారు. 1969 నుండి 1971 మధ్య రాజేష్ ఖన్నా సృష్టించిన రికార్డు నేటికీ చెక్కుచెదరలేదు. కేవలం మూడేళ్ల వ్యవధిలో వరుసగా 15 సోలో హిట్ చిత్రాలను అందించి బాలీవుడ్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఆరాధన, ఆనంద్, కటి పతంగ్, అమర్ ప్రేమ్ వంటి చిత్రాలు అతడిని తిరుగులేని స్టార్‌గా నిలబెట్టాయి. ఆ సమయంలో ఆయన మేనరిజమ్స్, రొమాంటిక్ ఇమేజ్ దేశవ్యాప్తంగా ఒక మ్యానియాను సృష్టించాయి. విమర్శకులు పనికిరాడు అన్న చోటే ఆయన ఒక స్టార్ గా ఎదిగారు. రాజేష్ ఖన్నా కెరీర్‌లో కొన్ని ఆసక్తికరమైన మలుపులు కూడా ఉన్నాయి. భారతీయ చలనచిత్ర చరిత్రలో క్లాసిక్‌గా నిలిచిపోయిన -మిస్టర్ ఇండియా- సినిమా ఆఫర్ మొదట ఆయన వద్దకే వచ్చింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించడంతో ఆ అవకాశం అనిల్ కపూర్ వరించింది. అలాగే అమితాబ్ బచ్చన్ ఎదుగుతున్న తరుణంలో వారిద్దరి మధ్య తీవ్రమైన పోటీ ఉండేది. తన స్టార్‌డమ్ తగ్గుతున్న క్రమంలో బచ్చన్ తనను వెనక్కి నెడుతున్నారని ఖన్నా భావించేవారని యాసిర్ ఉస్మాన్ తన పుస్తకంలో పేర్కొన్నారు. నటుడిగానే కాకుండా రాజేష్ ఖన్నా రాజకీయాల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 1990వ దశకంలో న్యూఢిల్లీ నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సినీ జీవితంతో పోలిస్తే రాజకీయాల్లో ఆయన విజయం తక్కువే అయినా ఒక ప్రజా నాయకుడిగా తనదైన ముద్ర వేశారు. కేవలం ఒక -ఫాల్తూ యాక్టర్- అని అవమానించిన చోటే కోట్లాది మంది ఆరాధ్య దైవంగా మారిన రాజేష్ ఖన్నా ప్రయాణం పట్టుదలఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపిస్తుంది.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN